# సెయింట్‌లూయిస్ హిందూ దేవాలయము.



పదహారు సంవత్సరముల చరిత్ర కలిగిన ఈ దేవాలయము నగరమునకు నడిబొడ్డున, మాంచెస్టర్ రోడ్డు దరిలో నున్నది. ఇక్కడ అర్చకులు ప్రత్యేక శ్రద్ధతో, మనము నిత్యము చేసేవి, ప్రత్యేకమైన దినములలో చేసే పూజల అంతరార్ధమును వివరిస్తారు. దేవాలయ కార్యవర్గము ఎందరో కళాకారులను ఆదరిస్తూ, వచ్చే భక్తులకు మధురమైన దృశ్య, శ్రవణ (హరికథ, కర్ణాటిక సంగీతము, త్యాగరాజ ఆరాధనోత్సవములు, నటరాజ ఆరాధనోత్సవములు మొదలైనవి) ఆనందాన్ని కలిగిస్తున్నది. ఈ చిత్రమును శ్రీమతి ఎం. లక్ష్మి గంగా భవాని గారు గ్రహించారు.

ఈ హిందూ దేవాలయము మొదట నాట్ ఫర్ ప్రోఫిట్ సంస్థగా మిస్సోరి రాష్ట్రములో మార్చి 7వ తేదీ, 1988లో నమోదు చేయబడింది.

ఏప్రిల్ 21, 1990లో భూమి పూజను (శంకుస్థాపనను) చేబట్టి, వి. గణపతి స్థాపతి మరియు అసోసియేట్స్, చెన్నై దేవాలయనిర్మాణశిల్పమును కూర్చగా, ఆలయ ప్రారంభోత్సవము నవంబరు 8వ తేదీ, 1991లో జరిగింది. మొదటిలో దేవుని పటములు మాత్రమే ఉండేవి. తరువాత పంచలోహములతో తయారుచేసిన ఉత్సవ విగ్రహాల సంప్రోక్షణ జనవరి 21, 1995 నాడు జరిగింది.

రెండవ దశ నిర్మాణం జులై 12, 1995లో ప్రారంభమయ్యింది. 1997 జనవరి 21న ఇండియానుండి పదకొండుమంది శిల్పులు ఏకదీక్షతో పనిచేసి రెండవ దశను పూర్తిచేసారు. 1998 జులై 6వ తేదీన విగ్రహములకు ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకము జరిగాయి. ఇక మూడవ దశలో రాజగోపురనిర్మాణము చేపట్టారు. తరువాత నవగ్రహములకు ప్రాణప్రతిష్ఠ, రాజగోపురమునకు కుంభాభిషేకము జులై 8, 2000లో జరిగింది.

సెయింట్ లూయిస్ హిందూదేవాలయ కార్యవర్గానికి ధన్యవాదములు.

<u>సంస్థ చిరునామా:</u>

**725 Weidman Rd, St. Louis, MO 63011.**
**Tel# (636)-230-3300**

- సుశ్రీ.